ప్రచార హోరు.. కారుదే జోరు

లింగాల/బల్మూరు/అమ్రాబాద్, నవంబర్ 8: మండలంలో ప్రచారంలో కారుదే జోరు కొనసాగుతున్నది. బుధవారం మండలం లోని వల్లభ పూల్, లింగాల, అంబట్ పల్లి, శాయిన్‌పేట, అప్పాయిపల్లి తదితర గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో జోరు పెంచారు. ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుధీర్ గౌడ్ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బీఆర్ఎస్ నాయకులు హన్మం తునాయక్, సందీప్‌నాయక్, మల్లేశ్, శంకర్ నాయక్, మంగమ్మ పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

అభివృద్ధి అంటేనే గులాబీ జెండా అంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. బుధవారం మండలం లోని అనంతవరం, రామాజిపల్లి, మహదేవపూర్, బల్మూరు, తోడేళ్లగడ్డ, పాలిశెట్టిపల్లి, గట్టుతుమ్మెన్, కొండనాగు, తుమ్మెన్‌పేట, లక్ష్మిపల్లి, జినుకుంట తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మి, విండో చైర్మన్ నర్సయ్య, సర్పంచులు తిరుపతిరావు, అంజనమ్మ, శివశంకర్, సహదేవు, శ్రీరాంనాయక్, ఎంపీటీసీలు సురేందర్ రావు, అంకులయ్య, ఆంజనేయులు, లక్ష్మీదేవమ్మ, అనిత, నాయకులు పండుగ జగదీశ్వర్‌రెడ్డి, కరుణాకర్ రావు, గోపా నాయక్, బండపల్లి వెంకటయ్య, నాగయ్య,రాజేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివశంకర్, కాశన్న, గోల్ల శ్రీను, రమేశ్, సుల్తాన్, కృష్ణయ్య, తిరుపతయ్య, రాములు, సురేశ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్, ప్రేమ్‌రావు,బాల స్వామి, శ్రావణ్ ఉన్నారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో గడప గడపకూ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం కుమ్మరోనిపల్లిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నెల్లికంటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. పదర మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు నేతలతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గువ్వల బాలరాజును అధిక మెజార్టీతో గెలిపించుకుందాము న్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాంబాబునాయక్, ఎంపీటీసీ సునీత శ్రీనివాస్, ఎల్లమ్మ బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, ముత్యాలు, బాల్‌నారాయణ, అజయ్, అనిల్, శరత్, నిరంజన్ యువకులు పాల్గొన్నారు.

సింగారం గ్రామ బీజేపీ నాయకులకు గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ లోకి ఆహ్వానిస్తున్న విప్ గువ్వల బాలరాజు

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

అచ్చంపేటరూరల్, నవంబర్ 8: మండలం లోని సింగారం గ్రామానికి బీజేపీ నాయకులు,కార్యకర్తలు బుధవారం రాత్రి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహంలో బీఆర్ ఎస్‌లో చేరగా వారికి గులాబి కండువాలను కప్పి విప్ గువ్వల సాదరంగా స్వాగతం పలికారు. రాబోవు కాలం బీఆర్ ఎస్‌దేనని గువ్వల బాలరాజు గెలుపునకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని శపథం చేశారు. బీజేపీ నుంచి చేరిన వారిలో పానుగంటి రేణయ్య, పానుగంటి తిరుపతయ్య, పానుగంటి బాలరాజు, బోల్లు శ్యాం సుందర్‌యాదవ్, బూరం సతీశ్‌యాదవ్ కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్, బోడ నారాయణ, సైదులుయాదవ్, తిరుపతియాదవ్, కొండేమోని తిరుపతి యాదవ్ దగ్గుస తీష్, తిరుపతి, కొండెమోని శ్రీనుయాదవ్, ఉడుత నరేశ్, పానుగంటి శ్రీకాంత్ ఉన్నారు.

లింగాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బల్మూరు: కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

అమ్రాబాద్: కుమ్మరోనిపల్లిలో..

పేద కుటుంబానికి చేయూత

పోల్కంపల్లిలో పేద కుటుంబానికి సాయం అందిస్తున్న నాయకులు

వంగూరు నవంబర్ 8: మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో గత నెల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో భార్య పిల్లలు వీధిన పడ్డారు.దీంతో గ్రామానికి చెందిన కేటీఆర్ సేవా సమితీ జిల్లా అధ్యక్షులు సురేందర్,గ్రామ యువకుడు మహేశ్ కలిసి గ్రామానికి చెందిన మరో 60 మంది సహకారంతో బుధవారం మృతుడు తిరుపతయ్య భార్యకు రూ.34 వేలు అందించారు.

ఉచిత ఆయుర్వేద శిబిరం

అమ్రాబాద్, నవంబర్ 8: మండలంలోని మొట్టచామిడి గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మన్ననూర్ ఆయుర్వేద వైద్యులు జాన్సన్ తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

లింగాల, నవంబర్ 8: మండల కేంద్రానికి చెందిన రైతు ఉప్పరి రాములుకు చెందిన గేదె విద్యు దాఘాతతో మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. గ్రామ శివారు లోనితన పొలంపక్కన మేత మేస్తూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

పెనిమిళ్లలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఉప్పనుంతలలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు

పీయూలో విద్యార్థుల ఎంపిక

పాలమూరు, నవంబర్ 8 : పాలమూరు విశ్వవిద్యాలయలంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు పీయూ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివిధ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైరవీలకు ఎలాంటి తావు లేకుండా ప్రతిభ ఆధారంగా ఎంపికలు చేయాలని, ఎంపికైన విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు మహారాష్ట్రలో ఉంటుందని తెలిపారు. కల్చరల్ యాక్టివిటీస్, రన్నింగ్, క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన పది మంది బాలికలను, పది మంది బాలురను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రొ గ్రాం ఆఫిసర్ రవికుమార్, డాక్టర్ శివకుమార్, స్వరూప, గాలెన్న, జ్ఞానేశ్వర్, అర్జున్‌కుమార్, రవీందర్ గౌడ్, ఈశ్వర్, చిన్నాదేవి ఉన్నారు.

కార్యకర్తలు, అభిమానులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న గువ్వల బాలరాజు

కార్యకర్తలను ఉత్సాహ పరిచిన విప్ గువ్వల

అచ్చంపేట టౌన్, నవంబర్ 8: కార్యకర్తలను ఉత్సాహ పరిచి ఎంతో ఉత్సాహంతో ఆటపాటలతో చిందులేశారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు. బుధవారం ఉదయం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి గోపిరామ్‌కు సమర్పించిన అనంతరం బయటికి వచ్చిన సమయంలో కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో జై జీబీఆర్, జైకేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రజల ఆకాంక్ష నెరవేర్చే విధంగా నా జీవితాన్ని అచ్చంపేట ప్రజలకు అంకితం చేస్తున్నాను. అచ్చంపేటను మరో సిద్దిపేటగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నానని అన్నారు. ఇప్పటికే అచ్చంపేటలో జరిగిన అభివృద్ధిని చూసి ఆదరించాలని అన్నారు. అచ్చంపేట సాగునీటి పథకాన్ని సాధించి శంకుస్థాపన చేసుకున్నాం. అప్పర్ ప్లాట్ గా పిలువబడే పదర, అమ్రాబాద్ మండలానికి ప్రతి గుంటాకు సాగునీరు అందించి తీరుతా. ప్రశాంతంగా ఉన్న అచ్చంపేటను ఆగం చేయడానికి కుట్రదారులు, దోపిడీదారులు తనపై విమర్శలు చేస్తున్నారని, తన పని తీరు, నైజం ప్రజలకు తెలుసన్నారు. అచ్చంపేట ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులు భుజాలపై ఎత్తుకొని ఊరేగించారు. వారితో కలిసి డ్యాన్స్ చేశారు. జై జీబీఆర్, జై కేసీఆర్ అంటూ నినాదాలు హోరెత్తించారు. అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో అంబేద్కర్ చౌరస్తా కిక్కిరిసింది.

బాధిత కుటుంబానికి గువ్వల పరామర్శ

అచ్చంపేట రూరల్, నవంబర్ 8: మండల పరిధిలోని నడింపల్లిలో బుధవారం కొంగర మహేశ్, మండల ఈశ్వరయ్య మరణించిన విషయం తెలుసుకోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇరువురి స్వగృహాలకు వెళ్లి, పార్థివదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరమర్శించి, పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల అధ్యక్షులు అజయ్ కుమార్, బీఆర్ ఎస్ గ్రామాధ్యక్షులు రవిందర్ గౌడ్, మండల నాయకులు ప్రతాప్ రెడ్డి, నాయకులు రాములు, అంజి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

గువ్వలకు మద్దతుగా తమ్ముడి ప్రచారం

కంసానిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న గువ్వల సోదరుడు రమేశ్

ఉప్పునుంతల, నవంబర్ 8: మండల పరిధిలోని కంసానిపల్లి, ఉప్పునుంతల, సదగోడు, పెద్దాపూర్, పెనిమిళ్ల తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. కంసానిపల్లిలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సోదరుడు రమేశ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించి అన్న బాలరాజును మూడోసారి గెలిపించాలని ఓటర్ల కోరారు. ఆయన వెంట నాయకులు, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, గణేశ్, శ్రీను, పర్వతాలు, మల్లయ్య, పరశురాములు, శేఖర్, వెంకటేశ్, లింగస్వామి, సయ్యద్, రాంప్రసాద్, వెంకటేశ్, మల్లేశ్, సుధాకర్, రాజు, చిన్నజంగయ్య, సురేందర్, బాలస్వామి, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

వంగూరు మండలంలో..

వంగూరు, నవంబర్ 8: మండలం లోని పోల్కంపల్లి,డిండిచింతపల్లి, సర్వారెడ్డిపల్లిలో బుధవారం ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్‌కు మద్దతుగా కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోకుండా బీఆర్ ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిలు, నాయకులు రవీందర్‌రెడ్డి, పుల్లయ్య, సత్యం, మల్లేశ్, శేఖర్, శ్రీను, సాయన్న, నిజాం, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.